ప్రజాశక్తి
ఆదివారం 23 నవంబర్ 2025

సత్యసాయిబాబా సమాధిని దర్శించుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

'మానవ సేవే మాధవ సేవ'

వార్త 6లో

బాబా శతజయంతి సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

లేబర్ కోడ్లు అమలు చేస్తే ప్రతిఘటిస్తాం

వార్త 4,8లో

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

సిబ్బందితో మాట్లాడుతున్న ఎఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి

పెండింగ్ కేసులు లేకుండా చూడాలి : ఎఎస్పీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలో పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని తాడిపత్రి ఎఎస్పీ రోహిత్‌కుమారౌచౌదరి తెలిపారు. శనివారం పెద్దవడుగూరులోని పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రామాల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, రౌడీషీటర్లు, తదితర కేసులపై చర్చించారు. ఎలాంటి కేసులు పెండింగ్ లేకుండా త్వరితగతిన చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ కేసులపై ప్రత్యేకంగా తెలుసుకున్నారు. ఆయన వెంట సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, ఎఎస్ఐ మధుసూదనరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు 'మాంటిస్సోరి' విద్యార్థి

ప్రజాశక్తి-రాప్తాడు

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు రాప్తాడు మండలం గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిస్సోరి ఎలైట్ విద్యార్థి మనిముతుమ్ సింగ్ ఎంపికయ్యాడు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మనిముతుమ్‌సింగ్ అండర్-14 కేటగిరిలో ఈనెల 19, 20, 21వతేదీల్లో మదనపల్లి సమీపంలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎండి కృష్ణభరత్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థితోపాటు కోచ్ శేఖర్‌ను పాఠశాల కరస్పాడెంట్ కృష్ణసమీరా, ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

సిఐ శంకరయ్య తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-అనంతపురం

సిఐ శంకరయ్య తొలగింపు ఉత్తర్వులను ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు చేశారు. రాష్ట్రంలో అత్యంత వివాదమైన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కురుబ సామజిక వర్గానికి చెందిన సిఐ శంకరయ్యను తొలగించడం అన్యాయమన్నారు. హత్యకేసులో చిన్న ఉద్యోగిని బలి చేయడం ఎంత వరకూ సమంజమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిఐ శంకరయ్య తొలగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యమీమాభూషణ్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రకళ గర్భిణులకు శనివారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్కానింగ్ పరీక్షలు చేయ డంతోపాటు రక్తపోటు, బరువును పరిశీలించారు. తర్వాత పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పిలు మంజుల, భార్గవి, ఎఎన్ఎం, ఆశావర్కర్లు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్‌ను పరిశీలిస్తున్న వైద్యురాలు

పాఠశాలలు ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి పాఠశాల సముదాయం అభ్యాసం, మార్గదర్శకత్వం, ఆవిష్కరణలకు కేంద్రంగా మారాలని పాపంపేట క్లస్టర్ కార్యదర్శి, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి అన్నారు. కక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించడం కోసమే క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అంతేగాకుండా భవిష్యత్ శిక్షణ నిర్ణయాల్లో అభిప్రాయాన్ని, అమలు నివేదికలను సకాలంలో సమర్పించేందుకు కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

మాట్లాడుతున్న కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి

నాలుగు రోడ్ల సర్కిల్‌లో బ్రిడ్జి నిర్మించాలి

సిసిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-రాప్తాడు

మండల కేంద్రం లోని రాప్తాడు-చెన్నై హైవే నాలుగు రోడ్ల సర్కిల్‌లో యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం నాలుగు రోడ్ల సర్కిల్‌లో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలుగు రోడ్ల వెంబడి నిత్యం వేలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయన్నారు. ఇలాంటి ప్రదేశంలో హైవే అధికారుల డిజైన్ లోపం వల్ల బ్రిడ్జి లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు రూరల్ ప్రాంతీయ కమిటీ సభ్యులు పుష్పరాజ్, కమిటీ సభ్యులు సుబ్బారావు, సుబ్బారావు, మల్లేష్, మల్లేష్, అమర, నారాయణస్వామి, శివ, పెద్ద నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

ప్రజాశక్తి-అనంతపురం

ఇద్దరు పేద విద్యార్థులకు అమ్మ సంస్థ ద్వారా ట్యాప్‌టాప్‌లు, ఆర్థికసాయం అందించారు. అనంతపురం నగరానికి చెందిన లక్ష్మీనారాయణ, సుజాత కుమారులు నరేష్, అనిల్ ప్రభుత్వ పాఠశాలల చదివి 70శాతంపైగా మార్కులు సాధించి ఉత్తీర్ణులయ్యారు. వారి ప్రతిభకు తగ్గట్టుగా కర్నూలు జిల్లాలోని ప్రతిష్టాత్మక పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్‌లో సీట్లు సాధించారు. అయితే విద్యార్థులను చదివించేందుకు తండ్రి లక్ష్మీనారాయణ తీవ్ర ఇబ్బందులు పడేవాడు. విషయం తెలుసుకున్న అనంతపురానికి అమ్మ సంస్థ రమణారెడ్డి ఆయా విద్యార్థులను తన కార్యాలయానికి పిలిపించుకుని ల్యాప్‌టాప్‌లతోపాటు ఆర్థికసాయం అందించారు.

ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న అమ్మ సంస్థ రమణారెడ్డి

'అనంతలక్ష్మి'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలు రెనాల్ట్ నిస్సాన్, టాటా మోటార్స్ వంటి కంపెనీల ప్రతినిధులు హాజరై విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 136 మంది విద్యార్థులు పాల్గొనగా 68 మందిని రెనాల్ట్ నిస్సాన్, 37 మందిని టాటామోటార్స్ కంపెనీ ట్రైనీ ఇంజినీర్లుగా ఎంపిక చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కుటాల శ్రీనివాసులు తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో నియమితులైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఎం.అనంతరాముడు, వైస్‌ఛైర్మన్ ఎం.రమేష్‌నాయుడు, ప్రిన్సిపాల్ కుటాల శ్రీనివాసులు, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు వి.సురేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రత సామాజిక బాధ్యత

ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బాలల భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్డీటీ బధిరుల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలఫెర్రర్ మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద అన్నారు. అలాంటి వారి హక్కులు, బాధ్యతలను తెలుసుకుని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే ఆర్డీటీ సంస్థ బాలల హక్కుల పరిరక్షణకు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, ఆర్డీటీ డైరెక్టర్లు మోహన్‌మురళి, మహమ్మద్ రఫీక్, లక్షణరావు, సీనియర్ కౌన్సిలర్ హేమలత, అసిస్టెంట్ డైరెక్టర్ యుగంధర్ నాయుడు, ఆర్డీటీ కోఆర్డినేటర్లు ఆదినారాయణ, అరుణ, గీత, కృష్ణయ్య, సుధీర్‌రెడ్డి, రీజినల్ ఇంజినీర్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, చిన్నారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న విశాలఫెర్రర్

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వెంకటాద్రిపల్లి విద్యార్థులు

జూడో క్రీడాకారులతో అధ్యాపకులు

బెలుగుప్ప : ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీశిరీషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.భరత్ 66 కిలోల విభాగం, సి.మైలార్ 55 కిలోల విభాగంలో జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీడీ రాఘవేంద్ర తెలిపారు.

అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్.. ఓ అద్భుతం

బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎంపి అంబికా లక్ష్మీనారాయణ నిధులతో అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంకు ఓ అద్భుతమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కొనియాడారు. శనివారం మిల్క్ బ్యాంకును సందర్శించిన ఎమ్మెల్యే బ్యాంకులో లభిస్తున్న సేవలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు అదృష్టంగా భావించాలన్నారు. ఎందుకంటే పసికందుల ఆకలి తీర్చడం దైవకార్యంతో సమానమన్నారు. తర్వాత మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు వచ్చిన తల్లులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో మూడు మిల్క్ బ్యాంకులు ఏర్పాటు చేయగా అందులో అనంతపురం ఒకటి అన్నారు. మిల్క్ బ్యాంక్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఆవశ్యకతను తల్లులకు వివరించి చైతన్యవంతులను స్తున్న ఆర్ఎంఒ డాక్టర్ గుజ్జల హేమలత, సిబ్బందిని ఎమ్మెల్యే ప్రశంసించారు.

చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఖైదీలు సత్తవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి-గుత్తి

ఖైదీలు జైలు నుంచి విడుదల అనంతరం సత్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాసమితి కార్యదర్శి ఎన్.రాజశేఖర్ సూచించారు. శనివారం పట్టణంలోని ప్రత్యేక ఉపకారాగారాన్ని తనిఖీ చేసి బ్యారెకులు, వంటగది, స్టోర్ గది, రికార్డులు, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన ఖైదీలతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నేరాలు చేసి జైలుకు వస్తే కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడతారని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక సబ్‌జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎ.సూర్యనారాయణ, కోర్టు టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

ఖైదీల భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాసమితి కార్యదర్శి ఎన్.రాజశేఖర్

విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

స్థానిక కళాశాల బాలుర వసతి గృహంలో వార్డెన్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ రమణ దాదాపు 125 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తర్వాత కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎపి కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య

ప్రజాశక్తి-రాప్తాడు

అరటి పంటను సాగు చేసి నష్టాల పాలవుతున్న అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పరసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి గ్రామాల్లో సాగు చేసిన అరటి తోటలను కౌలు రైతుసంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మూడెకరాల్లో పంట సాగు చేయగా కనీసం కూలీల ఖర్చు కూడా వచ్చే పరిస్థితి లేదని గొందిరెడ్డిపల్లికి చెందిన రైతు సీనయ్య నాయకుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆరెకరాల్లో పంట సాగు చేయగా ఒక్కో ఎకరాకు దాదాపు రూ.2లక్షల వరకూ పెట్టుబడి అయిందని.. ప్రస్తుతం కోత దశలో ఉన్నా పంటను అడిగే వారు లేరని పరసన్నాయపల్లిలో రైతు నాగిరెడ్డి వాపోయాడు. అనంతరం కౌలు రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ అరటి రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పంటను కోస్తే కూలీల ఖర్చు కూడా రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారంటే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. కావున ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధరలో ప్రభుత్వమే అరటి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, రైతులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరటితోటను పరిశీలిస్తున్న నాయకులు

పోస్టర్లను విడుదల చేస్తున్న అతిథులు

బాలికలను చదివిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం..

ప్రజాశక్తి-బొమ్మనహాల్

బాలికలను చదివించి దేశాన్ని రక్షించుకుందామని సిడిపిఒ నాగమణి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు గుడ్‌టచ్..బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు. అలాగే బాల్య వివాహాలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఒ కమలమ్మ, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బలవంతంగా చిల్లర కొట్టు తొలగింపు

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని రజాపురం గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న చిల్లర కొట్టు (బంకు)ను అధికారులు బలవంతంగా తొలగించారని బాధిత వికలాంగురాలు కె.తులసి వాపోయింది. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించేందుకు అధికారులు గ్రామంలో తన బంకు ఉన్న స్థలాన్ని ఎంపిక చేశారు. అయితే బంకు తొలగించేందుకు గడువు ఇవ్వాలని కోరినా పట్టించుకోకుండా జెసిబితో బలవంతంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేసింది. బంకు పెట్టుకుని తను జీవనం సాగిస్తున్నానని అయితే అధికారులు ఉన్న ఫలంగా వచ్చి తొలగిస్తే ఎలా బతకాలని వాపోయింది. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతోంది.

డిగ్రీ కళాశాల తనిఖీ

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ డిగ్రీ కళాశాలను ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ మౌనీష్‌సుభ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎన్‌సిసికి కల్పించాల్సిన సౌకర్యాలపై ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణకు వివరించారు. తర్వాత ఒటి ట్రాక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఇన్‌ఛార్జి గోవర్ధన్, అధ్యాపకులు బాబు, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కమాండింగ్ ఆఫీసర్ మౌనిష్

ఎల్ఐసి లబ్ధిదారులకు బోనస్ పెంచాలి

ప్రజాశక్తి-అనంతపురం

ఎల్ఐసి లబ్ధిదారులకు బోనస్ పెంచాలని ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకుతోట జగదీష్ కోరారు. శనివారం నగరంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎల్ఐసి కార్యాలయంలో 11వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా యూనియన్ నాయకులను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన యూనియన్ ఉండటం వల్లే ప్రభుత్వం ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీని తొలగించిందన్నారు. అలాగే కస్టమర్లకు బోనస్ పెంచడంతోపాటు భార్యాభర్తలకు మెడికల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఆదిశేషయ్య, ట్రెజరర్ ఆదిశేషయ్య, ఆలిండియా లీడర్లు నారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జోనల్ లీడర్లు కృష్ణారెడ్డి, డివిజనల్ లీడర్లు జైభారత్‌రెడ్డి, సుబ్రమణ్యం, కిష్టప్ప, డెవలప్‌మెంట్ ఆఫీసర్ల యూనియన్ ప్రెసిడెంట్ మారెన్న, స్టాఫ్ యాజమాన్యం సేల్స్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రొద్దం హరి, ఎల్ఐసి బ్రాంచ్.2 ఏజెంట్లు విరూపాక్షిరెడ్డి, నాగేందర్‌రెడ్డి, రమణ, వన్నూర్‌వలి, నారాయణస్వామి, రామముని, ప్రకాష్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, విశాలాక్షి, మల్లికార్జున, రాజగోపాల్, రసూల్, సీనా, రామయ్య, లక్ష్మీనారాయణ, శేషయ్య, వేంపల్లి ఆదినారాయణ, మురళి, జనార్ధన, రామాంజి, బాలరాజు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ఆధార్ ఉంటేనే పౌష్టికాహారం : సిడిపిఒ

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని అంగన్వాడీ లబ్ధిదారులకు ఆధార్ ఉంటేనే పౌష్టికాహారం అందజేస్తామని ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీప్రసన్న తెలిపారు. శనివారం మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి, బైరసముద్రం, గుండిగానిపల్లి, పోలేపల్లి, తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రీస్కూల్ పిల్లలు నమోదు, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామాంజనమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తిప్పిరమ్మ, ఎర్రమ్మ, లక్ష్మక్క, గాయత్రీ, లత, అనిత, సంతోషమ్మ, రేణుకమ్మ, గౌరమ్మ, శిల్పి, తిప్పక్క, ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీప్రసన్న

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు పిల్లలపల్లి పీడీ

బ్రహ్మసముద్రం : జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు పిల్లలపల్లి వ్యాయామ ఉపాధ్యాయుడు జగన్మోహన్‌రెడ్డి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కత్తే బసవరాజు, ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పిల్లలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగన్మోహన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

మండల వ్యాప్తంగా గ్రామసభలు

మాట్లాడుతున్న అధికారులు

పామిడి : మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డులు, ఈకెవైసి, కొత్త జాబ్ కార్డుల మంజూరు కోసం శనివారం ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండలంలోని దేవరపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఎంపిడిఒ తేజోష్ణ, ఎపిఒ ఆదినారాయణమ్మ మాట్లాడుతూ ఈకెవైసితో నకలీ జాబ్‌కార్డులను అరికడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఏడుమల్ల సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ మునీంద్ర, ఇసి జిగిని, సిఒ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

వీరనారి ఝాల్కారిబాయికి నివాళి

ఝాల్కారిబాయికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం రూరల్ : కళ్యాణదుర్గం మండలం దొడగట్ట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన వీరనారి ఝాల్కారిబాయి జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాల్కారిబాయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్న, చంద్రశేఖర్‌రెడ్డి, సీతాలక్ష్మి, రాజన్న, రమేష్, జయలక్ష్మి, నాగలత, విజయ్‌కృష్ణ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామిరెడ్డి కార్మికులకు అన్యాయం చేస్తే సహించం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎటిఎం నాగరాజు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎటిఎం నాగరాజు హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీరామిరెడ్డి కార్మికులు స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద చేపట్టిన రిలేదీక్షలు శనివారం 6వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలతోపాటు ప్రయివేట్ వ్యక్తులు, రైతుల వద్ద పనిచేసే శ్రామికులకు కూడా వేతనాలు పెంచేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వేతనాలు తగ్గించేలా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రత్యేకించి తాగునీటి పథకం కాంట్రాక్టర్ దక్కించుకున్న అడపాల వెంకట్రావు, ఆయన మనుషులు కార్మికులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పూనుకోవడం సహించమన్నారు. బలవంతంగా ఖాళీ బాండ్లలో సంతకాలు చేయించుకునే పద్ధతులు ఇప్పుడే చూస్తున్నామన్నారు. 15ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలేదీక్షలో ఎస్సీ, ఎస్టీ జెఎసి తాలుకా అధ్యక్షుడు చెలిమప్ప, మండల అధ్యక్షుడు గోపాల్, తాగునీటి యూనియన్ కోశాధికారి వన్నూరుస్వామి, అల్లాబకాష్, హనుమంతురెడ్డి, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రిలేదీక్షలో మాట్లాడుతున్న ఎటిఎం నాగరాజు

వికలాంగుల రాస్తారోకో

ఆర్టీసీ హెడ్ క్లర్క్ దురుసు తీరుపై నిరసన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

కళ్యాణదుర్గం ఆర్టీసీ హెడ్ క్లర్క్ శివప్రసాద్ వికలాంగులపై దురుసుగా వ్యవహరిస్తుండడాన్ని నిరసిస్తూ వికలాంగులు శనివారం స్థానిక హిందూపురం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ గత శుక్రవారం పట్టణానికి చెందిన వికలాంగులు వడ్డేగోపాల్, బోయ నాగరాజు ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లి సర్టిఫికెట్లు జతచేసి హెడ్‌క్లర్క్‌కు ఇవ్వగా స్పందించిన ఆయన మీకు బస్సుపాసు ఇవ్వనని చెప్పారన్నారు. దీంతో ఎందుకు ఇవ్వరని ప్రశ్నింగా నానాదుర్భాషలాడారన్నారు. సమస్యను ఆర్టీసీ అధికారులకు విన్నవించేందుకు వెళ్లగా సరైన సమాధానం రాకపోవడంతో నిరసన తెలిపామన్నారు. విషయం తెలుసుకున్న సిఐ హరినాథ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. హెడ్ క్లర్క్‌పై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోయ రాజేష్, జిల్లా అధ్యక్షులు వసంత్‌కుమార్, పట్టణ అధ్యక్షులు ఉద్దీప్‌సింహా, రూరల్ అధ్యక్షులు దొణస్వామి, వడ్డే గోపీ, నాగరాజు, వెంకటేష్, నాగమణి, ఖాజీపీరా, అమరేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వికలాంగులు

లేబర్ కోడ్లు అమలు చేస్తే ప్రతిఘటిస్తాం

క్రైం కార్నర్

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

అనంతపురం : ఆటో బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామం శివారులో చోటు చేసుకుంది. శనివారం ఉదయం నింబగల్లు గ్రామం నుంచి వై.రాంపురం గ్రామానికి రోడ్డు పని కోసం వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన వెంకటేశులు, యల్లప్ప, సురేష్, యల్లప్పను స్థానిక ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండలంలోని లచ్చానుపల్లి గ్రామంలో ఓ మహిళ శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన సరస్వతి కొంతకాలంగా అనారోగ్యం, కుటుంబ సమస్యలతో బాధపడుతుండేది. పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా వ్యాధి న్యాయం కాలేదు. దీంతో మనస్థాపానికి గురైన ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష ద్రావకం తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మద్యం దుకాణంలో చోరీ

గుత్తి : పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో ఉన్న మద్యం దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. మద్యం దుకాణం వెనక వైపు ఉన్న గోడకు కన్నం వేసి గుర్తు తెలియని దుండగులు లోనికి ప్రవేశించారు. అక్కడ మద్యం బాటిళ్లతో ఉన్న బాక్సులను ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లారీ ఢీ.. గొర్రెలు మృతి

బొమ్మనహాల్ : గొర్రెల మందపై లారీ వెళ్లడంతో దాదాపు 8 గొర్రెలు మృతిచెందాయి. మరో 18 గాయపడిన ఘటన మండల పరిధిలోని నేమకల్లు గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక నుంచి ఆంధ్రాకు మేపుకోసం వస్తున్న గొర్రెల మందపై నేమకల్లు సమీపంలో ఓ లారీ మందపైకి దూసుకొచ్చింది. దీంతో ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. మరో 18 గొర్రెలు గాయపడ్డాయి. విషయం తెలుసుకున్న సర్పంచు పరమేశ్వర బాధిత గొర్రెల యజమానుల వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత అధికారులకు సమాచారం అందించారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కాపరి వేడుకుంటున్నాడు.

ట్రాక్టర్ ఢీ.. వ్యక్తికి గాయాలు

రాయదుర్గం రూరల్ : పట్టణ శివారులో ఉన్న మల్లాపురం లేఔట్ వద్ద శనివారం సాయంత్రం ట్రాక్టర్ ఢీకొనడంతో మల్లాపురానికి చెందిన విశ్వనాథ్‌రెడ్డి తీవ్ర గాయాలపాలయ్యాడు. బాధితులు, కాలనీవాసులు తెలిపిన వివరాల మేరకు.. విశ్వనాథ్‌రెడ్డి రాయదుర్గంలో పని ముగించుకుని మల్లాపురం వద్ద ఉన్న తోటకు వెళ్తుండగా మల్లాపురం లే అవుట్ సమీపంలోని టిట్కో ఇళ్ల నుంచి ఎర్రమట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో విశ్వనాథ్‌రెడ్డిని 108లో గాయపడిన రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బళ్లారికి తరలించారు.

మృతిచెందిన గొర్రెలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కార్మికులకు నష్టదాయకంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని సిఐటియు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, ఎస్.నాగేంద్రకుమార్, రాజేష్‌గౌడ్, రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్ అమలును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద లేబర్ కోడ్ ప్రతులను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పలుమార్లు సమ్మెలు, నిరసనలు తెలియజేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని విమర్శించారు. అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్స్ తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధం అన్నారు. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్‌లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను జొప్పించారని మండిపడ్డారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, జీతభత్యాలపై వేటు వేసేందుకు యాజమాన్యాలకు లేబర్ కోడ్‌ల రూపంలో ప్రభుత్వాలు ఆయుధాలు ఇస్తుండడం దుర్మార్గం అన్నారు. చట్టబద్ధంగా సమ్మె చేసే హక్కు ఉన్నప్పటికీ జిల్లాలో కూడా అనేక పరిశ్రమల్లో కార్మికుల్ని సమ్మె చేశారని నిర్ధాక్ష్యణంగా, కక్ష పూరితంగా యాజమాన్యం తొలగించిన ఘటనలు ఉన్నాయన్నారు. కార్మికులకు నష్టదాయకంగా ఉన్న లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. లేబర్ కోడ్‌లను అమలు చేస్తే భవిష్యత్తులో కార్మికులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు వెంకటే నారాయణ, కృష్ణుడు, నాగభూషణం, రమాదేవి, చిరంజీవి, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుమలేష్, ఎర్రిస్వామి, లక్ష్మీ నరసమ్మ, మంత్రి వరలక్ష్మి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మధు, ఆటో యూనియన్ నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలి
సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు
లేబర్ కోడ్ ప్రతులు దహనం

మెడికల్ సేల్స్ రెప్రజెంటీవ్‌ల మద్ధతు

లేబర్ కోడ్‌ల అమలు ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రెప్రజెంటీవ్‌ల యూనియన్ నాయకులు మద్దతుగా పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సేల్స్ రెప్రజెంటీవ్‌ల యూనియన్ రాష్ట్ర నాయకులు మనోహర్, విశ్వనాథ్, ఏజీ రాజమోహన్, చంద్రశేఖర్, శ్రీనివాసరావు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను కార్మికులను నష్టదాయకంగా ఉన్నాయని తక్షణమే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

గుంతకల్లు : కార్మికులు రక్తమోడ్చి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ట్రేడ్ యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల కుదింపు అమలు ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ శనివారం వామపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, ఐఎఫ్‌టియు పట్టణ కార్యదర్శి రామదాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లు,

అనంతపురంలో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించిందన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నాలుగు లేబర్ కోడ్స్ తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధమన్నారు. కార్మిక లోకానికి నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ల నాయకులు కుళ్లాయప్ప, గురుస్వామి, ఆటో హరి, మల్లయ్య, చిదంబరం, జిలాన్, రాజు, హరి, ఈరన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎటిఎం నాగరాజు, తాలుకా అధ్యక్షులు రంగనాథ్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలుకా అధ్యక్షుడు చెలిమప్ప, మండల అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద లేబర్‌కోడ్ జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మిక యూనియన్ నాయకులు వన్నూరుస్వామి, అశోక్, అల్లాబకాష్, రమేష్, హనుమంతురెడ్డి, కార్మికులు, వివిధ ప్రజాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గుంతకల్లులో నిరసన తెలుపుతున్న ట్రేడ్ యూనియన్ నేతలు

కళ్యాణదుర్గంలో పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

మాట్లాడుతున్న సిఐటియు నాయకురాలు ఎం.నాగమణి

కేంద్రీకృత వంటశాలల ఏర్పాటును విరమించుకోవాలి

సిఐటియు నాయకురాలు ఎం.నాగమణి

ప్రజాశక్తి-గుత్తి

కేంద్రీకృత వంటశాలల (స్మార్ట్ కిచెన్ సెంటర్లు) ఏర్పాటు నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం గుత్తిలో భోజన పథకం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, కార్మికుల పొట్ట కొట్టేందుకే కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ బడి భోజనం పథకాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే 23 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సకాలంలో వంటలు వండి విద్యార్థులకు వేడివేడిగా అందిస్తారన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. విద్యార్థులకు ఇచ్చే మెనూ ఖర్చులను ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో వంటగదులను ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, యూనియన్ జిల్లా కోశాధికారి సరస్వతి, నాయకురాలు ప్రమీల, భారతి, లక్ష్మీదేవి, రామేశ్వరమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులకు అండగా నిలుద్దాం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఇబి దేవి

ప్రజాశక్తి-అనంతపురం

హెచ్ఐవి బాధితులకు అండగా ఉందామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఇబి దేవి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని బుడ్డప్పనగర్‌లో మైభారత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి ప్రభావిత పిల్లలతో వారి అవసరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలు ఆత్మ న్యూనతకు లోనవకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. హెచ్ఐవికి చికిత్స అందుబాటులో ఉందన్నారు. చికిత్స సంబంధ విషయాల్లో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఎఆర్‌టి కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ హెచ్ఐవి అనేది భయపడాల్సిన వ్యాధి కాదన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి వ్యాధుల్లాగే దీర్ఘకాలిక వ్యాధి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లారెడ్డి, అనంతపురం అర్బన్ సిడిపిఒ అనూరాధమ్మ, తెలుగు నెట్‌వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వీరాంజనేయులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, సూపర్‌వైజర్ జీవీ రమణ, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రమణ, అనంత నెట్‌వర్క్ జిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, లింక్ వర్కర్ స్కీం డిఆర్‌పి రమేష్‌యాదవ్, రిడ్స్ పియు ప్రాజెక్టు మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఇబి దేవి

సిఏఆర్ఏ ప్రాజెక్ట్ దేశానికే ఆదర్శం

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అసియన్ ఫ్రాటెర్నా- ఎకాలజీ సెంటర్ అమలు చేస్తున్న క్లైమేట్ అడాప్టేషన్ అండ్ రెసిలెన్స్ ఇన్ అగ్రికల్చర్ (సిఏఆర్ఏ) భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వాతావరణ–స్థితిస్థాపక ప్రాజెక్టుల అమలుపై పని చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. వివిధ సంస్థల నుంచి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు ఐసీఏఆర్ మాజీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్‌హెచ్. రవీంద్రనాథ్, నిపుణులు రెండు రోజుల సాంకేతిక సలహా కమిటీ సమావేశం ముగింపు సందర్భంగా శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసియన్ ఫ్రాటెర్నా–ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డితో కలిసి వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ జిల్లాలోని 12 దత్తత గ్రామాల్లో కమ్యూనిటీ ఆధారిత సంస్థలను చేర్చే ప్రక్రియను వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రశంసించారు. ఇక్కడ సహజ వనరులను సంరక్షించడానికి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు వ్యవసాయాన్ని స్వీకరించడానికి అద్భుతమైన ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎఎఫ్ఈసి గత సంవత్సరం నుంచి కొన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి గ్రామాల్లోని పరిస్థితుల ప్రాథమికాన్ని అధ్యయనం చేస్తోందన్నారు. చిన్న రూమినెంట్‌లను చూసుకునే విధానంలో, నీటి వనరులను అభివృద్ధి చేయడంలో దుర్బలత్వాలను తగ్గించడానికి ఐదు పౌరల వ్యవసాయ పర్యావరణ భావనను స్వీకరించడం, కమ్యూనిటీలను చేర్చే మార్పును తీసుకువస్తోందన్నారు. శాస్త్రవేత్తలు బండి వెంకటేశ్వర్లు, ఎన్.హెచ్.రవీంద్రనాథ్, అదే సంస్థకు చెందిన బిఎస్.సుష్మ, ఆచార్య ఎన్‌జి.రంగా విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ మాజీ డీన్ టి.యెల్లమందరెడ్డితో కలిసి గ్రామాలను సందర్శించిన తర్వాత, కోర్సు దిద్దుబాట్లకు కొన్ని ఆచరణాత్మక సూచనలు ఇచ్చారు. ప్రాజెక్ట్ అమలు చేస్తున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఎఫ్ఈసి గ్రామస్తులను కలుపుకుని తన సొంత నిధులతో ప్రాజెక్టును అమలు చేస్తున్న విధానం, సిబ్బంది క్షేత్రస్థాయిలో అన్ని అంశాలను జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకుంటున్నందున, ఈ ప్రాజెక్ట్ దేశానికి ఒక రోల్ మోడల్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎఫ్ఈఎస్ వాసన్, ఏపీఎంఏఎస్ ప్రతినిధులు భక్తర్ వలి,పవన్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

సప్తగిరి కళాశాలలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-హిందూపురం

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించుకునే వరకు వైసిపి ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మనోజ్ జూలియట్, వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరీష్ పేర్కొన్నారు. శనివారం హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో వైసిపి నేతల పెత్తనమా..: టిడిపి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగస్తుల స్థానాలలో వైసీపీ నాయకులు కూర్చొని విధులు నిర్వహిస్తుండటం విడ్డూరంగా ఉందని టిడిపి నాయకులు అన్నారు. శనివారం టిడిపి నాయకులు నగరంలోని 59వ డివిజన్ 72 సచివాలయాన్ని పరిశీలించారు. అక్కడ సచివాలయ ఉద్యోగుల స్థానంలో వైసిపి నాయకులు కూర్చొని ఉండటాన్ని వారు తీవ్రంగా తప్పు పట్టారు. వైసిపి కార్పొరేటర్ శేఖర్ బాబు అనుచరులు విధులు నిర్వహిస్తుండంపై సచివాలయం ఉద్యోగులను ప్రశ్నించారు. డివిజన్‌లో 72వ సచివాలయంలో సదరం సర్టిఫికెట్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి ప్రజల నుంచి వైసీపీ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని టిడిపి నాయకులు అన్నారు. ప్రభుత్వ పథకాలకు ఎవరు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవరం లేదన్నారు. డబ్బులు తీసుకునే చర్యలకు పాల్పడుతున్న వైసిపి కార్పొరేటర్ శేఖర్ బాబు, అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి నాయకులు అమిలినేని నరేంద్ర చౌదరి, సంజీవ, టైలర్ శ్రీన పాల్గొన్నారు.

ప్రత్యేక ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సుబ్బిరెడ్డిపల్లిలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజునాథ్, కళాశాల పరిపాలనాధికారి గంగిరెడ్డిలు మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక శిబిరం ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు గ్రామంలోని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు సామాజిక రుగ్మతలపై చైతన్యం తీసుకొస్తామన్నారు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని, ఎన్‌ఎస్‌ఎస్ ఆవశ్యకతను గురించి వివరించారు. చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతన్న, సుబ్బిరెడ్డిపల్లి సర్పంచ్ హనుమంతరాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.నాగేంద్ర, జి. ప్రకాష్, ఎస్.పార్థసారథి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

24న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి-అనంతపురం

ఈనెల 24వతేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఎంపిడిఒ ఓ.ఆనంద్ తెలిపారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్‌మెంట్‌ను వాట్స్‌ప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్‌మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు.

1100 సేవలను వినియోగించుకోండి

లిఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఇఒ గంగప్పకు డాక్టరేట్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మండల విద్యాశాఖాధికారి ఎహెచ్ గంగప్ప తెలుగు భాష కల్చరల్ ఆక్టివిటీస్టుకు అందించిన సేవలకు గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం తమిళనాడులోని ఊటీలో ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎంఈవో గంగప్పకు డాక్టరేట్ అందించారు. కళలలపై ఆసక్తి, డిగ్రీలలోనే మిమిక్రీ ఆర్టిస్టా గుర్తింపు, దుర్యోధన, కర్ణ, భీమ, శకుని ఏకపాత్రాభినయం చేశారు. దాదాపు నాలుగు భాషల్లో తెలుగు, కన్నడ, హిందీ, తమిళ భాషలలో పాటలు పాడుతూ, ప్యారడీ పాటలు కూడా రాశారు. ఆయన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ద్వారా డాక్టర్ గోపికన్నన్, ప్రభు రాజేంద్రన్, అన్నపూర్ణ సతపతి, కన్నడ డైరెక్టర్ అశ్వత్త బెల్గెరే చేతుల మీదు డాక్టరేట్‌ను ఎంఈవో అందుకున్నారు. కాగా ఇటీవల విజయవాడలో తెలుగు మాధురి, గుర్రం జాషువా అవార్డులను సైతం ఎఇఒ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో–2 ప్రసన్నలక్ష్మీ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆయన్ను అభినందించారు.

డాక్టరేట్ పొందిన అనంతరం మాట్లాడుతున్న ఎంఇఒ గంగప్ప

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని నంది సర్కిల్ సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలాజీ గురుస్వామి, భక్త బందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అయ్యప్ప మాలధారులకు అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఈ నెల 22 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహిస్తామన్నారు.

ఆలయంలో అయ్యప్ప మాలధారులకు జరుగుతున్న అన్నదానం

రోడ్డుపై మోకాళ్ల లోతు గుంతలు

కేసేపల్లి వద్ద అధ్వాన్నంగా రహదారి-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని కేసేపల్లి గ్రామం వద్ద కూతలేరు వంతెన సమీపంలో తాడిపత్రి–ధర్మవరం రోడ్డుపై మోకాళ్లలోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. తాడిపత్రి–ధర్మవరం ప్రధాన రోడ్డు కావడంతో నిత్యం భారీ వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఇక్కడ రోడ్డు చాలా దెబ్బతిన్నడంతో ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కూడా కోల్పోయాడు. ఇదే ప్రదేశంలో ముగ్గురు పదో తరగతి చదివే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో తాత్కాలికంగా రోడ్డుపై మట్టి తోలి మమా అనిపించారు. ఈ రోడ్డుపై రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

కేసేపల్లి వద్ద పడిన పెద్దపెద్ద గోతులు

సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకునేందుకు వెళ్తున్న రాష్ట్రపతి

రాష్ట్రపతికి సత్యసాయి చిత్రపటాన్ని అందిస్తున్న ఆర్‌జె.రత్నాకర్

'మానవ సేవే మాధవ సేవ'

◆ బాబా ప్రవచనం అనుసరణీయం
◆ శతజయంతి సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
◆ పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము


శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, పుట్టపర్తి రూరల్

'మానవ సేవయే...మాధవ సేవ' అని చెప్పడమే కాకుండా ఆచరణలో చేసి చూపించిన మహానుభావుడు సత్యసాయిబాబా అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రతి ద్రౌపది ముర్ము శనివారం ఉదయం పుట్టపర్తికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయం చేరుకుని సాయికుల్వంత్ హాలులో సత్యసాయి బాబా మహాసమాధాని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సమాజానికి సేవలందించిన వారిలో సత్యసాయి బాబా అగ్రభాగాన ఉంటారని కొనియాడారు. మానవ సేవయే మాధవ సేవ అని ప్రచారం చేస్తే ఆధ్యాత్మికను ప్రజాసేవ వైపు మళ్లించిన వ్యక్తి సత్యసాయిబాబా అనికొనియాడారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అన్న ఐదు మానవ విలువలు మన పాఠ్యాంశాలని ఆయన నమ్మడమే కాకుండా ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. 1969లోనే మహిళల అక్షరాస్యతను గుర్తించి ప్రత్యేకంగా బాలికల కళాశాలు ఆరంభించారని పేర్కొన్నారు.

సమాజాభివృద్ధిలో అందరూ కలసి పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కావాలన్న ఆకాంక్షలో భారత ప్రభుత్వముందని చెప్పారు. ఈ ఆకాంక్షకు అనుగుణంగా ఆధ్యాతిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు సంస్థలు కలసి పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఆ దిశగా దేశ పురోభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.

◆ సత్యసాయి సేవా సంస్థ ఒక ఆధ్యాత్మిక సంస్థనే కాదని, ఎక్కడ విపత్తు సంభవించినా ప్రజలను ఆదుకునేందుకు ఈ సంస్థ ముందుకొస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీర్చడానికి సత్యసాయి బాబా ఎంతగానో తపించడమే కాకుండా వాటిని పూర్తి చేసారని గుర్తు చేశారు. ఆయన ప్రవచనాలు ప్రపంచ శాంతిని నెలకొల్పే విధంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్శల్ టార్చ్ ఫర్ పీస్' జ్యోతి వెలిగించిన రాష్ట్రతి

శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యూనివర్శల్ టార్చ్ ఫర్ పీస్'ను వెలిగించారు. అంతకు మునుపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆదివాసీ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ' శ్రీ సత్యసాయి ఆదివాసీ మహిళా స్వాస్థ్య స్వశక్తీకరణ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సంబరంగా సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ - 20 మందికి బంగారు పతకాలు ప్రదానం

విద్యార్థికి పట్టా అందిస్తున్న ఉప రాష్ట్ర పతి

మాట్లాడుతున్న సిపి రాధాకృష్ణన్

స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి పుట్టపర్తి రూరల్

సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ లర్నింగ్ (డీమ్డ్ యూనివర్శిటీ) 44వ స్నాతకోత్సవం శనివారం సాయంత్రం సంబరంగా జరిగింది. పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరవగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌లు గౌరవ అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి విద్యా సంస్థలో అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ మాట్లాడారు.. ఇప్పుడు పట్టాలు పొందిన విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు అవబోతున్నారని వివరించారు. నేడు పరిశోధనలకు ఎంతగానో ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఇది కోవిడ్ సమయంలోనే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో భారతదేశంలో వ్యాక్సిన్ తయారు చేసి ప్రపంచ దేశాలకు తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. భారతదేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచం చెప్పేది భారత్ వినడం కాదు.. భారతదేశం చెప్పేది ప్రపంచం వినే విధంగా తయారవుతోందని పేర్కొన్నారు. సత్యసాయి విద్యా సంస్థలో విద్యతోపాటు క్రమశిక్షణను ఎంతగానో అలవరిచారని కొని యాడారు. నేల మీద కూర్చొని డిగ్రీ పట్టాలు పొందటం ఇప్పటి వరకు నేను ఎక్కడా చూడలేదని పేర్కొన్నారు. ఇప్పుడు పట్ట భద్రులైన వారందరూ సత్యం, ప్రేమ, సేవా భావాలను కలి గుండాలని సూచిం చారు. దీన్నే సత్యసాయిబాబా తన బోధనాల్లో చెప్పేవారని గుర్తు చేశారు. సాంకేతిక రంగంలో వస్తున్న అనుకూలతలను సద్వినియోగం చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను పదవ స్థానం నుంచి నాలుగో స్థానానికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా ముందుకెళ్లే విధంగా యువత ముందుకురావాలని పిలుపునిచ్చారు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారమూ ఉంటుందని వివరించారు. యువత కొత్త ఆలోచనలతో వస్తే రాష్ట్రంతో తగినంత ప్రోత్సహం అందివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. విద్యా శాఖ మంత్రి నారాలోకేశ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య సత్యసాయి యూనివర్శిటీ ప్రత్యేకత అని కొనియాడారు. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయం సత్యసాయి చూపిన దయా, కరుణ, ప్రేమతో ప్రకాశిస్తుందని చెప్పారు. ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ అన్నారు. ఈ ప్రాంతంలో పుట్టిన సత్యసాయి బాబా ప్రపంచ శాంతిని చాటి చెప్పారని గుర్తు చేశారు. సత్యసాయి డీమ్డ్ యూనవర్శిటీ వైస్ ఛాన్సలర్ రాఘవేంద్ర ప్రసాద్ తమ విద్యా సంస్థ పరిధిలో జరిగిన పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, రిజిస్ట్రార్ శ్రీకాంత్ ఖనన్ తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవంలో పాల్గొన్న సత్యసాయి విద్యార్థులు

ఖైదీల్లో మార్పు రావాలి

ఖైదీలకు సూచనలు చేస్తున్న న్యాయాధికారి వెంకటేశ్వర్లు నాయక్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ఉప కారాగారాన్ని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న ఖైదీల వివరాలు, ఎప్పటి నుండి ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేసి ఉపకారాగారానికి వచ్చారు అన్న వివరాలను ఉపకారాగార అధికారి హనుమప్పతో అడిగి తెలుసుకున్నారు. న్యాయాధికారి మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల కుటుంబ గౌరవ మర్యాదలు దెబ్బతింటాయన్నారు. అదే విధంగా ఆయా కుటుంబాలను సమాజంలో కూడా చిన్న చూపు చూడబడతారని తెలిపారు. దీనికి తోడు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందని తెలిపారు. చేసిన తప్పులే మళ్లీ చేసి జైళ్లకు రావడం వల్ల పోలీసు రికార్డుల్లో శాశ్వత నేరగాళ్లుగా ఉంటారని తెలిపారు. ఉప కారాగారం నుండి మార్పు మొదలు కావాలని సూచించారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర్, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి బాబా భక్తుడికి సన్మానం

నాగన్నను సన్మానించి, మెమోంటోను అందిస్తున్న సువర్ణ భారతీ విద్యా సంస్థల అధ్యక్షులు నీలకంఠరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబా భక్తులు పూజారి నాగన్నను శనివారం సువర్ణ భారతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా 40 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూజారి నాగన్నను కళాశాలల చైర్మన్ నీలకంఠారెడ్డి సన్మానించారు. భగవాన్ సత్యసాయిబాబా స్ఫూర్తితో నాగన్న మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి అనిల్ కుమార్, చైతన్య, రాము తదితరులు పాల్గొన్నారు.

'పట్టు' ప్రోత్సాహకాలు విడుదల చేయండి

రైతు రుణాలన్నీ మాఫీ చేయాలి - రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి

పట్టు పరిశ్రమ శాఖ ఏడీకి వినతిని ఇస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సహాక నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహాకాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టు రైతుల సమస్యలను పరిష్కరించాలని, వెంటనే ప్రోత్సహాకాలు విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హరితో పాటు పట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమ్‌కుమార్, సిద్దారెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం పట్టు రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పట్టు రైతులకు పండించిన పట్టుకు ఎంఎస్‌పి ధరలు నిర్ణయించాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డిని కోరామన్నారు. ఎంఎస్‌పి ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పి పట్టు రైతులు పండించిన 1కెజి పట్టు రూ.50 ప్రోత్సహకం అందించంచేలా జీవో విడదల చేయడంతో పాటు ప్రతి మూడు మాసాలకు ఒక సారి నిధులు విడుదల చేశారన్నారు. 2014-2019 మధ్య కాలంలో ఏర్పడిన టిడిపి ప్రభుత్వం అంతంత మాత్రంగా ప్రోత్సహాకాలు విడుదల చేసిందన్నారు. 2019 ఎన్నికల సమయానికి రూ.4కోట్ల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురంలో జరిగిన ఎన్నికల సభలో జగన్ మోహన్ రెడ్డి పట్టు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని, ఇస్తున్న ప్రోత్సహాకాలను రూ.50 నుంచి రూ.100 వరకు పెంచడంతో పాటు ఇతర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అయితే పట్టు రైతులకు గతంలో 90 శాతం సబ్సిడితో పట్టు రైతులకు ఇస్తున్న చంద్రికలు, ఇతర పరికరాలు ఇవ్వలేదన్నారు. దీంతో పాటు రైతులకు ఇస్తున్న స్ప్రింక్లర్లతో పాటు రేషం షెడ్డు నిర్మాణానికి ఇస్తున్న రూ.4లక్షలు సైతం ఇవ్వ లేదన్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్టు రైతులను ఆదుకుంటుందని రైతులు ఆశించారని, అయితే కూటమి సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం బకాయి ఉన్నా ప్రోత్సహాకాలు విడుదల చేసి పట్టు రైతులను, ఆదుకోవాలన్నారు. షెడ్ల నిర్మాణానికి రూ.16 లక్షల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో 90 శాతం సబ్సిడితో షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చేయుత నివ్వాలని కోరారు. పట్టు రైతులకు గతంలో ఇస్తున్న సబ్సిడీలన్ని ఇచ్చి ఆదుకోవాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిని ఏడీకి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

24న ఎక్సైజ్ వాహనాల వేలం

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు స్టేషన్‌లో వేలం వేయనున్నటు ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపారు. మోటార్‌సైకిళ్లు-22, కార్లు-5, ఆటోలు-2 ఉన్నాయన్నారు. పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు, వేలంపాట జరిగే రోజు రూ. 3వేలు చెల్లించి టోకెన్ పొందాలన్నారు. వేలంలో దక్కించుకున్న వారికి నిబంధనల మేరకు వాటిని అందిస్తామన్నారు.

ముదిగుబ్బ-పులివెందుల రహదారి ఇలా..!

ముదిగుబ్బ పులివెందుల రహదారిపై నిలిచిన నీరు

ముదిగుబ్బ : ముదిగుబ్బ-పులివెందుల రహదారి పట్టణంలో గుంతలమయమైంది. చిన్నపాటి వర్షం కురిసినా ఆ గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడిన సంఘటనలు ఉన్నాయి. అయినా ఆర్అండ్‌బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

బుక్కపట్నంలో పాచిపట్టిన దారి..!

బుక్కపట్నం : స్థానిక సుందరమయ్య కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం నీటితో ప్రవహిస్తూ పాచిపట్టి ప్రమాదాలకు నిలయంగా మారింది. కోటవీధి నుంచి శివాలయం, సుందరమయ్య కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపైకి నిత్యం ఇళ్లలోని వృథా నీరు చేరుతోంది. దీంతో ఆ దారి బురద మయంగా మారి, పాచిపట్టడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు జారి పడిన సందర్భాలు ఉన్నాయి.

బుక్కపట్నంలో నివాసాల మధ్య నిలిచిన నీరు

యూరియా పంపిణీ

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని గుండిగానిపల్లి గ్రామంలో రైతులకు శనివారం యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప, డీలర్ కేశవర్ధన్‌గౌడ్, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి రవీంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



కొత్తచెరువులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.రామకృష్ణ

హిందూపురంలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

ధర్మవరంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సిఐటియు నాయకులు జి.ఓబులు, తదితరులు

కార్మికుల హక్కులను నీరుగారుస్తున్న ప్రభుత్వాలు

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రజా సంఘాల నిరసన.. ప్రతులు దహనం

ప్రజాశక్తి-కొత్తచెరువు

కార్మికుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.రామకృష్ణ మండిపడ్డారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మిక చట్టాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శనివారం సిఐటియు, రైతు సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. రామకృష్ణ మాట్లాడుతూ కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా విభజిస్తే కార్మిక సంఘాలు సమ్మె చేసే హక్కును కూడా కోల్పోతాయన్నారు. మోడీ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చి అన్ని రంగాలను అణచి వేస్తుందన్నారు. 12 గంటల పని విధానం అమలు చేయడానికి సిద్ధమవుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల నుంచి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తక్షణమే ఆయా విధానాలకు స్వస్తి పలకాలని, లేనిచో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వో ఉషాకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు వెంకటేశు, జిల్లా కమిటీ సభ్యులు పైపల్లి గంగాధర్, సిఐటియు మండల కార్యదర్శి ముత్యాలు, బాల్ల అంజి, శంకర్ రెడ్డి మహబూబ్, లక్ష్మన్న, షబానా, నాగభూషణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రావణి, పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కళాజ్యోతి సర్కిర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు ఈ నెల 26వ తేదీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయన్నారు. బీహార్‌లో ఎన్నికలు ముగిసిన అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగానే కార్మికులకు అన్యా యం చేస్తుందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం చట్టాలను సవరించడం దుర్మార్గం అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులు, ఉద్యోగులను కలుపుకొని దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామనని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్‌హెచ్.బాషా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్‌ఖాన్, నాయకులు జెవి.రమణ, ఎల్.ఆదినారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి, చేనేత కార్మిక సంఘం నాయకులు గుంపు హరికుమార్, ట్రాన్స్‌పోర్ట్ రంగం టౌన్ ప్రెసిడెంట్ ఎస్.రఫీ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బాబు, ముకుంద, లక్ష్మీ, ఓబులేసు, అంగన్వాడీ నాయకురాలు దీన, షేక్షావలి, ఆటో కార్మికులు, జబీవుల్లా, గోపాల్. మంజు, బాబాఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి, కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గాయత్రి అధ్యక్షతన ఆశా వర్కర్లు తహశీ ల్దార్ మారుతికి వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఎందరో కార్మికులు కార్మిక బానిసత్వం నుంచి విముక్తి కోసం చేసిన సుదీర్ఘ సమరశీల పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మిక చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. వాటి ఫలాలు కార్మికులకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోక పోగా కార్మికులకు నష్టం కలిగేంచేలా కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్‌ల అమలుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. బడా పారిశ్రామికవేత్తలు, యాజమాన్యా లకు ఊడిగం చేసే

ముదిగుబ్బలో..

విధానాలు, 4 లేబర్ కోడ్‌ల అమలు ఉత్తర్వులను కేంద్రం తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాళ్లు రజియా, గంగరత్న, త్రివేణి, నిరోష, అశ్విని, భారతి, మల్లేశ్వరి, కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు రామకృష్ణ, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మాబు, బాబావలి, జింకా నాగరాజు, మహిళా సంఘం నాయకులు నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ నోటిఫై కాపీలు దహనం

పెనుకొండ : కేంద్రం ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి 4 లేబర్ కోడ్స్‌గా మార్చి అమలు చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ కాపీలను దహనంం చేసి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు బాబావలి, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు, హక్కులను హరించి పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికి పని చేస్తుందని మండిపడ్డారు. కార్మికులకు నష్టం కలిగించే

గాండ్లపెంట ప్రతులు దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

ఈ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బావమ్మ, తిప్పన్న, వెంకట్రాముడు, నరసింహా, ఓబి, ఆనంద్, వలి, ఓబులేసు, హనుమంతు, తిప్పన్న, హనుమంతు, సలీం తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దిల్షాద్, ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు బండల వెంకటేష్, చల్లా శ్రీనివాసులు, గోగుల చిన్న పెద్దన్న, వ్యకాసం నాయకులు నాగభూషణ, ఆదెప్ప, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, కేశవరెడ్డి, నరసింహులు, పెద్దన్న, బాషా, నల్లప్ప, రామ్‌దాసు, బండారు నారాయణ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో..

గాండ్లపెంట : లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా స్థానిక గ్రామ సచివాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కావున లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కెకె.రాజారెడ్డి, సిఐటియు నాయకులు అక్కులప్ప, వివోల సంఘం నాయకుడు చౌడయ్య, కదిరప్ప, నరసింహులు, గంగులప్ప, ఆంజనేయులు, రామంజులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముదిగుబ్బలో లేబర్ కోడ్‌ల నోటీఫై ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండల వెంకటేష్, టైలర్ ముస్తఫా, ఓబులేసు, ఆవాజ్ నాయకులు బాబ్‌జాన్, ఆటో కార్మిక సంఘం నాయకుడు శ్రీరామ్‌రెడ్డి, నౌషాద్, పక్కీరప్ప, రఫీ, హాజీవలి, అల్లాబకాష్, ఆటో యూనియన్, పంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కొమ్ము కాస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్.నరసింహులు విమర్శించారు. కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్‌గా మార్చి అమలు చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. జిఎల్.నరసింహులు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబ్‌జాన్, రామ్మోహన్, శివ, తిరుపాలు, బాలకృష్ణ, ఆంజనేయులు, కృష్ణానాయక్, సుధాకర్‌రెడ్డి, ఫాజిల్, ఖలందర్, రామాసినాయక్, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిఫికేషన్ వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా జెడ్పీ శ్రీనివాసులు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో ఉన్న లేబర్ చట్టాలను రద్దు చేని, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని నోటిఫికేషను జారీ చేశారన్నారు. దీని ద్వారా కార్మికులకు ఉన్న చట్టాలు లేకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులతో యంత్రాల తరహాలో పని చేయించుకోవడానికి పెట్టుబడిదారులు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దుచేని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సదాశివా రెడ్డి, పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ యూనియన్ నాయకులు మురళి, కృష్ణమూర్తి, మల్లయ్యా పాల్గొన్నారు.

బత్తలపల్లిలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు

పెనుకొండలో ప్రతులు దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

సోమందేపల్లిలో తహశీల్దార్ మారుతికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్రపతికి ఘనస్వాగతం, వీడ్కోలు

విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకి పూలబొకే ఇచ్చి స్వాగతం పలుకుతున్న సిఎంచంద్రబాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పుట్టపర్తికి వచ్చారు. ముందుగా ఆమె ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడ సిఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రులు లోకేష్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎస్.సవిత, కందుల దుర్గేష్, ఎంపీలు బికె.పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, పరిటాల సునీత, ఎంఎస్.రాజు, అమిలినేని సురేంద్ర బాబు, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ ఛైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సీసీఎల్‌ఎ, స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పూలబొకేలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి విమానాశ్రయం నుంచి నేరుగా ప్రశాంతి నిలయం చేరుకున్నారు. బాబా మహాసమాధిని దర్శించుకుని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనం తరం ఆమె తిరుగు ప్రయాణం అవ్వగా పుట్టపర్తి విమా నాశ్రయంలో సిఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు వీడ్కోలు పలికారు. ఆమె ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో సిఎం చంద్రబాబు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు, ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. ఆయన మధ్యాహ్నం 3.07 గంగలకు ప్రత్యేక విమానంలో విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతికి సిఎం చంద్రబాబు, మంత్రు లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ పూలబొకేలు ఇచ్చి స్వాగతం పలి కారు. ఆయన ప్రశాంతి నిలయం చేరుకుని సాయి కుల్వంత్ హాలులోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన సత్యసాయి బాబా డీమ్డ్ యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణకు స్వాగతం పలుకుతున్న మంత్రులు సవిత, సత్యకుమార్, అనగాని

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న చిలకం దంపతులు

రేగాటిపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి : చిలకం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని రేగాటిపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. ఆ ప్లాంట్‌ను శనివారం చిలకం మధుసూదన్‌రెడ్డి భార్య చిలకం ఛాయాదేవితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ప్లాంట్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు లభిస్తుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.

లేపాక్షి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-లేపాక్షి

లేపాక్షి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్ తెలి పారు. స్థానిక దుర్గా వీరభద్ర పాపనేశ్వర ఆలయం ఎన్నో ఆశ్చర్యాలు, అద్భుతాలకు నిలయం అని ఛైర్మన్ తెలిపారు. ఆయన శనివారం గైడ్ విరూ పన్నతో కలిసి ఆలయ పైకప్పునకు ఉన్న చిత్రాలను పరిశీలిం చారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఆలయంలోని చిత్రకళ పర్యాటకు లను విశేషంగా ఆకర్షిస్తాయ న్నారు. వాటిని పరిరక్షించేందుకు, మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ సహకా రంతో కేంద్ర పురావస్తు శాఖ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో కలిసి నివేదిక సిద్ధం చేస్తామని తెలిపారు. వారి వెంట అధికారి రాము, అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీనరసింహ, దేవాదాయ శాఖ అధికారులు ఉన్నారు.

లేపాక్షి ఆలయాన్ని పరిశీలిస్తున్న రమానందన్, తదితరులు

'పేదలందరికీ ఇళ్లు'పై అవగాహన

గృహ నిర్మాణ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టిడిపి నాయకులు, అధికారులు

ప్రజాశక్తి -రొద్దం

ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు నిర్మిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కూటమి నాయకులు, అధికారులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా శనివారం కూటమి నాయకులు, అధికారులు మండల వ్యాప్తంగా ఇల్లు లేని పేదలను గుర్తించే పనిలో ఉన్నారు. అలాగే గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పేదల వద్దకు వెళ్లి జియో ట్యాగింగ్ చేసి ఫొటోలు తీయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం గృహాలు నిర్మించి ఇస్తుందని భరోసా ఇస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, చెన్నకేశవులు, సత్యశేఖర్, శ్రీధర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలో ఉన్న 16 పంచాయతీల్లో శనివారం ఉపాధి హామీ పనులపై గ్రామసభలు నిర్వహించారు. ఎపిఒ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈకేవైసీ ప్రక్రియ 87 శాతం అయిందని, నూతన జాబ్‌కార్డుల కోసం 89 మంది, జాబ్‌కార్డుల్లో మార్పుల కోసం 32 మంది అర్జీలు ఇచ్చారన్నారు. వచ్చే సోమవారం నుంచి మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పని కల్పిస్తామన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, టిడిపి నాయకులు రామాంజనేయులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురం : మండలంలోని 11 గ్రామపంచాయతీల్లో ఉపాధి గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపిడిఒ రామారావు, ఎపిఒ శివన్న తెలిపారు. జాబ్‌కార్డు కోసం 200 దరఖాస్తులు అందినట్లు ఎపిఒ తెలిపారు. ఆంధ్ర నుంచి కర్నాటక సరిహద్దు వరకూ ఉన్న లింకు రోడ్డులను ఉపాధి హామీ నిధులతో వేయాలని వలస గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు కోరారు. ఫారం ఫండ్, పర్కులేషన్ పాండ్, తదితర పనుల కోసం దరఖాస్తులు వచ్చినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, కుమార స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడరంగప్ప పాల్గొన్నారు.



సోమందేపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-లేపాక్షి

గత శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మరణించిన మహేష్‌రాజు కుటుంబానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 50 వేలు అందజేశారు. ఆ మొత్తాన్ని శనివారం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు మహేష్‌రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే వారు వైద్యానికి ఖర్చు చేసిన నగదును సిఎం సహాయ నిధి ద్వారా మంజూరయ్యేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. వారి వెంట నాయకులు ఆనంద్‌కుమార్, సైపుల్లా, అంగడి అంజి ఉన్నారు.

మహేష్‌రాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

ఘనంగా కనకదాసు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని కలిపి గ్రామంలో ఏర్పాటుచేసిన కనకదాసు విగ్రహాన్ని శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సవిత ఆవిష్కరించారు. మంత్రిని కురుబ సామాజిక వర్గం ప్రజలు ఘనంగా సత్కరిం చారు. మంత్రి మాట్లాడుతూ మా తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం కనకదాసు విగ్రహాన్ని అందజేశామన్నారు. అనంతరం కురుబ సామాజికవర్గం మహిళలు గ్రామంలో జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నరహరి, చిన్నప్పయ్య, సొసైటీ అధ్యక్షు లు వీరాంజనేయులు, అశ్వర్థనారాయణ, కంబాలపల్లి సర్పంచి మంజు, కలిపి సొసైటీ అధ్యక్షులు రామ చంద్ర, టైలర్ ఆంజనేయులు, సిద్ధన్న, చెన్నకేశవులు, వలువురు డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండలంలోని మేకలపల్లి గ్రామంలో కురుబ సామాజిక వర్గం ప్రజలు భక్త కనకదాసు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి యువ నాయకులు కురుబ ఆదినారాయణ, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కనకదాసు చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకదాసు చిత్రపటాన్ని వాహనంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు సిద్దలింగప్ప, గంగప్ప, నాగేష్, ముత్యాలు, అజ్జప్ప, గంగాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో కనకదాసు విగ్రహాన్ని ఊరేగిస్తున్న ప్రజలు

అలరించిన నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శిల్పారామంలో డిఆర్‌డిఎ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అఖిల భారత సరాస్ ఫెయిర్-2025 కార్యక్రమంలో భాగంగా ధర్మవరం లలిత కళానికేతన్ బాబు బాలాజీ శిష్య బృందం కూచిపూడి, భరతనాట్యం, అన్నమయ్య, రామదాసు కీర్తనలకు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. మేళకు వచ్చిన మహిళలు, చిన్నారులు నృత్య ప్రదర్శనను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, సెర్ప్, శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సూపర్ సిక్స్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రెండో విడతలో రూ. 7వేలను రైతుల బ్యాంకు ఖాతాలో జమచేయడం హర్షించదగ్గ విషయమని కూటమి నాయకులు తెలిపారు. వారు సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

చేనేత కార్మికునికి ఆర్థికసాయం

గోరంట్ల : పట్టణంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు మహబూబ్‌బాషా భార్య అనారోగ్యం తో బాధపడుతుంది. ఈ విషయం తెలియడంతో టిడిపి నాయకుడు నిమ్మల శ్రీధర్, నీలకంఠారెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ నబిరసూల్, మైనార్టీ నాయకులు కలీమ్‌ఖాన్ శనివారం వారి ఇంటికి వెళ్లి రూ. 52వేలు మహబూబ్‌బాషాకు అందజేశారు

వారపు సంతలో సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి-రొద్దం

రొద్దంలో ప్రతి శనివారం వారపు సంత నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే శనివారం నిర్వహించిన వారపు సంతకు మండలంలోని నారనాగేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కూరగాయలు కొనేందుకు వచ్చాడు. ఆయన కూరగాయలు కొనుగోలు చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు చొక్కా పై జేబులో ఉన్న రూ. 18 వేల విలువ చేసే వన్ ప్లస్ సెల్‌ఫోన్‌ను అపహరించినట్లు బాధితుడు వాపోయాడు.

గుండుమలను కలిసిన మారుతిప్రసాద్

టిడిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి-అమరాపురం

టిడిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, టిడిపి సీనియర్ నాయకులు పిఎస్.మారుతిప్రసాద్ నియమితులయ్యారు. ఆయనను శనివారం టిడిపి నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ దాదు, కోకన్వీనర్ చెన్నప్ప, మండల కార్యదర్శి బిఎస్.నాగరాజు, నాయకులు మంజునాథ్, రఘు, గురు, సిద్ధప్ప పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల గుర్తింపునకు గ్రామసభలు

ప్రజాశక్తి-పరిగి

మండలంలో ఉపాధి హామీ పనులు గుర్తించేందుకు శనివారం అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా గ్రామ సభలు నిర్వహించినట్లు ఎపిఒ అప్పస్వామి తెలిపారు. గ్రామసభల్లో పని కోసం దరఖాస్తులు స్వీకరించడంతో పాటు అవసరమైన వారికి నూతనంగా జాబ్‌కార్డ్స్ మంజూరు, పనుల గుర్తింపు, తదితర అంశాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

సోమందేపల్లి : సోమందేపల్లికి చెందిన మైనార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచి యుడి. కుళ్లాయప్ప శనివారం అయ్యప్పమాలధారులకు భిక్ష(అన్నదానం) ఏర్పాటుచేశారు. స్థానిక మారుతీ నగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో సుమారు 30 మంది అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు.

అయ్యప్ప మాలధారులతో కుళ్లాయప్ప

పట్టు రైతులకు ఇన్సెంటివ్ ఇవ్వాలి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టు రైతులకు ప్రభుత్వం వెంటనే ఇన్సెంటివ్ ఇవ్వాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరి, జంగాలపల్లి పెద్దన్న పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయంలో ఎడిని కలిసి పట్టు రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2019 నుంచి బకాయి ఉన్న రూ. 80 కోట్ల ఇన్సెంటివ్స్‌లను వెంటనే విడుదల చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో జమా చేయాలని కోరారు. ఇప్పటికే రైతాంగం వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు పెరిగి, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయి, గిట్టుబాటు ధర అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ఇన్సెంటివ్స్ విడుదల చేసి పట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి



సిరికల్చర్ ఎడికి వినతిపత్రం ఇస్తున్న ఎపి రైతు సంఘం నేతలు

పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మహాదేవ, సహాయ కార్యదర్శి మారుతి, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి గిరీష్, సిఐటియు నాయకులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ భక్తవత్సలం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, కళాశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యతో పాటు సంస్కారం చాలా అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్

ఫ్రెషర్స్ డేలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ భక్తవత్సలం

విజయలక్ష్మి, అధ్యాపకులు ఆజాద్, నందగోపాల్, అరవింద్, హరీష్, బాలమోహన్, కవిత, నౌరిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటైనర్ బార్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

వ్యక్తి మృతి.. రూ. 1.5 లక్షల మద్యం అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి-పరిగి

మండలంలోని పెద్దరెడ్డిపల్లి గ్రామ శివారులో ఏవీ వైన్స్ పేరుతో ఓ కంటైనర్‌లో మద్యం షాపు నిర్వహిస్తున్నారు. అందులో శుక్రవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఓ వ్యక్తి మృతి చెందగా, రూ. 1.5 లక్షల విలువ చేసే మద్యం అగ్నికి ఆహుతైంది. వివరాలు.. మండలానికి రెండు మద్యం షాపులు కేటాయించగా అందులో ఓ షాపును విజయ్ అనే వ్యక్తి కంటైనర్‌లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి నితిన్ అనే వ్యక్తి షాపు వేళలు ముగిసిన తర్వాత రోజూ లాగానే డోర్ లాక్ చేసుకొని నిద్రపోయాడు. అయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అతడు మృతి చెందాడు. ఉదయం షాపునకు వచ్చిన కస్టమర్స్ కిటికీలో నుంచి చూడగా ప్రమాదం జరిగినట్లు గుర్తించి సమాచారం ఇవ్వడంతో హిందూపురం ఎక్సైజ్, పరిగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. షాపులోని స్టాక్ రూంలో రూ. 1.5 లక్షల విలువ చేసే సుమారు 15 కేసుల మద్యం అగ్నికి ఆహుతైందని యజమాని తెలిపారు. అలాగే కౌంటర్‌లో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, ఫ్యాన్లు, సీసీ కెమెరాలు మొత్తం కాలిపోయాయి. మృతుడి భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా భవనం అయి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం లేదని, కంటైనర్ మొత్తం ఇనుము కావడంతో ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా కంటైనర్ మద్యం షాపునకు అనుమతి ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు హడావిడిగా అక్కడికి చేరుకుని మరమ్మతులు చేశారు. కాగా ఈ సంఘటన పలు అనుమానాలకు తావిస్తోంది.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన మద్యం

మృతిచెందిన నితిన్

ఇన్‌సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-గాండ్లపెంట

ఇన్‌సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి జి.రామ్మోహన్ కోరారు. ఎస్‌టియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక జడ్పీ హైస్కూల్, మోడల్, ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వం నమోదు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పాసవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పుపై ప్రభుత్వం తక్షణమే రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఎస్‌జిటిలకు తెలుగు, హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు చక్రపాణి, కరుణాకర్, వేణు, అంజాద్, సాయిరామ్, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

ధర్మవరం బాలికల క్రికెట్ జట్టు విజయం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

బాలికల కోసం నిర్వహించిన ప్రతి ష్టాత్మక గ్రామీణ క్రికెట్ లీగ్‌లో ధర్మవరం బాలికల క్రికెట్ జట్టు విజయం సాధించిందని కోచ్ రాజశేఖర్ తెలిపారు. లీగ్‌లో భాగంగా శనివారం బత్తలపల్లిలో ధర్మవరం, బత్తలపల్లి బాలికల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బత్తలపల్లి జట్టు 16.4 ఓవర్లలో 41 పరుగులకే ఆలౌట్ అయింది. ధర్మవరం జట్టు బౌలర్లు జి.సాయిజ్యోతి, జి.తనూజ చెరో 5 వికెట్లు పడగొట్టారు. ధర్మవరం జట్టు ఒక వికెట్ కోల్పోయి 4.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించింది. ధర్మవరం జట్టును కోచ్‌తో పాటు పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎంఅండ్‌డి ఎస్‌టిఎల్ కావేరి, ఆర్‌డిటి కుమార్, మాల్యవంతం పిఇటి నాగరాజు, ధర్మవరం కబడ్డీ కోచ్ జి.పృథ్వీ, క్రికెట్ కోచ్‌లు రాజశేఖర్, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ మ్యాచ్‌లో ప్రతిభ చాటిన ప్లేయర్లు

నాగిరెడ్డిపల్లిలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-కొత్తచెరువు

పశువులకు గర్భకోశ, తదితర ఎలాంటి వ్యాధులు రాకుండా పాడి రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.వెంకటేషులు సూచించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం పశువుల్లో గర్భకోశ వ్యాధులకు పశు వైద్యాధికా రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వెంకటేషులు మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పెయ్యదూడలు పుట్టే వీర్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని, తద్వారా పాలఉత్పత్తితో పాటు మేలు జాతి పెయ్యదూడలు పొందవచ్చన్నారు. పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ పాటిల్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల పోషణ, ప్రాముఖ్య త, దాణా గురించి వివరించారు. శిబిరంలో 48 పశువులకు చికిత్స చేసి రూ. 20 వేల విలువ చేసి మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, జాఫర్‌వలి ఖాన్, జానకి రామ్, శ్రీనివాసులు, సృజన, పవన్, నాగేంద్ర, నసీమ బేగం, నిషా, రహమత్, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేషులు

పేరు మార్పు/సవరణ

నేను ఎం.రాధమ్మ W/o మద్దిపట్ల నాగ భూషణ, నివాసం : డోర్ నెం. 6-119-ఎ, బచ్చునపల్లి, వనవోలు, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా - 515231.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు ఎం. రాధమ్మ అని నమోదు కాబడినది. ఇప్పుడు పుట్టినతేది, మరియు పాస్‌పోర్టు ప్రకారం పేరు మార్పు/ సవరణ చేయగా **మద్దిపట్ల రాధ** W/o **మద్దిపట్ల నాగ భూషణ (MADDIPATLA RADHA, W/O MADDIPATLA NAGA BHUSHANA)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా పేరు **మద్దిపట్ల రాధ** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

In The Court of the Senior Civil Judge, Kadiri
S.O.P. No. 02/2025

Between:-
K.Shahanaz Khatoon
... **Petitioner** (పిటీషనర్)
And
Nil ... **Respondent** (రెస్పాండెంట్)

పై దావాలో అర్జీదారు అయిన **K.Shahanaz Khatoon** D/o Late K.Khasim Khan, D.No. 8-281, Iqbal Road, Kadiri నివాసి అయిన అను ఆమె పై నెంబరు కేసును పై కోరుర్టలో వారసత్వ సర్టిఫికెట్ కొరకు దాఖలు చేసి ఉన్నారు. ఇందులో K.Fazululla Khan S/o Late K.Khasim Khan పేరున ఉన్న చరఆస్తులు గురించి ఎవరికి అయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తమరి అభ్యంతరాలు తేది: **18-12-2025 ఉదయం 10.30** నిమిషములకు స్వతహాగా హాజరు అయిన తేదీ న్యాయవాది ద్వారా కానీ వారి అభ్యంతరములను తెలుపవలసినదిగా కోరడమైనది. లేనియెడల పై కేసును పరోక్షముగా తీర్మానించడము జరుగునని కోర్టువారి ఆదేశాల మేరకు తెలియజేయడము జరిగినది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 18-12-2025, స్థలం: కదిరి

గజ్జల గంగిరెడ్డి, అర్జీదారుల తరపు
న్యాయవాది, కదిరి - 515591,
శ్రీ సత్యసాయి జిల్లా. సెల్: 7013467710

పుట్టపర్తి.. ప్రపంచ ఖ్యాతి..!

పుట్టపర్తి సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి

- ఒకప్పుడు కుగ్రామం... కాలక్రమంలో జిల్లా కేంద్రం..!
- సత్యసాయి కేంద్రంగా పుట్టపర్తికి ప్రపంచస్థాయి గుర్తింపు
- బస్సేలేని ప్రాంతానికి విమానాలు
- పర్యాటకంగానూ అభివృద్ధి
- నేడు సత్య సాయి 100వ జయంతి వేడుకలు
- పుట్టపర్తిలో పండుగ శోభ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఒకనాటి కుగ్రామమైన పుట్టపర్తి నేడు జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందింది. స్వాతంత్రం వచ్చిన 15 ఏళ్లకు పుట్టపర్తి గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఏర్పడింది. అప్పట్లో పెంకుటిళ్లు, పూరిళ్లలో ఇక్కడి ప్రజలు నివసించేవారు. శ్రీసత్యసాయి బాబా పుట్టపర్తికి రావడంతో ఈ ప్రాంతం స్వరూపమే మారిపోయింది. ఒకప్పుడు బస్సే లేని ఈ గ్రామానికి నేడు విమానాలు వస్తున్నాయంటే ఈ ప్రాంతం ఎలా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ నుంచి అన్ని నగరాలకూ రైల్వే సౌకర్యం ఏర్పడింది. కుగ్రామమైన పుట్టపర్తి నేడు అంచలంచెలుగా ఎదిగి సత్యసాయి జిల్లా కేంద్రంగా ఏర్పడింది. పుట్టపర్తి జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివద్ధి చెందే అవకాశాలు ఏర్పడ్డాయి. జిల్లాకేంద్రంగా ఏర్పడిన తరువాత ప్రభుత్వ కార్యాలయాలకు ఇబ్బంది లేకుండా సత్యసాయి ట్రస్టు వారి ఆధీనంలో ఉన్న భవనాలను కార్యాలయాల కోసం అప్పగించింది. దీంతో కొత్త జిల్లా అయినప్పటికీ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పాలన పరంగా అధికారులకు విధుల నిర్వహణ సులభతరం అయింది.

బాబా రాకతో మారిన పుట్టపర్తి రూపరేఖలు

1925 నవంబర్ 23న పుట్టపర్తిలో పెద్ద వెంకమ్మ రాజు, ఈశ్వరమ్మ దంపతులకు సత్యనారాయణ రాజు జన్మించారు. తన 15 ఏట సత్యనారాయణ రాజు తాను సత్యసాయిబాబా అని ప్రకటించుకున్నారు. అప్పట్లో చిన్న గుడిలా ఉన్న ఆయన నివాసం సత్య సాయిబాబాగా అవతరించిన తరువాత ప్రశాంతి నిలయంగా మారింది. ఇక్కడకు దేశ విదేశాలకు చెందిన పర్యాటకులు, భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. దాదాపు 180 దేశాల్లో సత్యసాయి సేవా సమితులు ఏర్పడ్డాయి. సత్యసాయి ట్రస్టును ఏర్పాటు చేసి పలుసేవా కార్యక్రమాలను చేపట్టారు. కరువు జిల్లా అయిన అనంతపురంలో తాగునీటి కోసం దాదాపు రూ.400 కోట్లు వెచ్చించి 1100 గ్రామాలకు తాగునీరు అందించిన ఘనత సత్యసాయికి దక్కుతుంది. ఈ జిల్లాలోనే కాక రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లాలకు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీరు అందించారు. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు సత్యసాయి సేవాసమితిల ఆధ్వర్యంలో సేవాదళ్ ఆ ప్రాంతాలకు వెళ్లి సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. బాబా మరణానంతరం ట్రస్టు ఆధ్వర్యంలో అలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. బాబా తన తల్లి కోరిక మేరకు విద్య, వైద్యం సదుపాయాలను విస్తరించారు. ప్రధానంగా పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అత్యంత అధునాత వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ ఆస్పత్రిలో గుండె, కన్ను, ఆర్థోపెడిక్, తదితర రోగాలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. పుట్టపర్తిలోని జనరల్ ఆసుపత్రిని నెలకొల్పి ఇక్కడా ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా పట్టపర్తిలో పలు విద్యాసంస్థలనూ ఏర్పాటు చేశారు. పుట్టపర్తితో పాటు అనంతపురం, కర్నాటక రాష్ట్రంలోని బృందావన్‌లో కూడా సత్యసాయి విద్యా సంస్థలు ఉన్నాయి. ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న విద్యాలయాలు దేశీయంగానూ ఎంతో ప్రాచుర్యం పొందాయి. పుట్టపర్తిలో రైల్వే స్టేషన్, విమానాశ్రయం కూడా ఉన్నాయి.

పర్యాటకంగానూ పుట్టపర్తి అభివృద్ధి

పుట్టపర్తిని పర్యాటకంగానూ అభివృద్ధి చేసేలా సత్యసాయి సెంట్రల్ ట్రస్టు చర్యలు తీసుకుంది. ఇటీవల పుట్టపర్తిలోని చిత్రావతి నదిలో బోట్ క్లబ్ ఏర్పాటు చేశారు. సత్యసాయి మహాసమాధి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఈ బోటు క్లబ్ ఎంతో ఆహ్లాదకరంగా అలరిస్తోంది. సత్యసాయి సంస్థలు ఏర్పాటు చేసిన హిల్‌వ్యూ స్టేడియం సమీపాన వెలసిన చైతన్య జ్యోతి మ్యూజియం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. యూనివర్సిటీ వద్ద వెలసిన పురాతన మ్యూజియం సత్యసాయి బాబా జీవిత చరిత్ర గురించి పర్యాటకులకు అర్థమయ్యే విధంగా ఏర్పాటు చేశారు. చిత్రావతి ఒడ్డున వెలసిన పురాతన కల్పవక్షం అలరిస్తోంది. పెద్దపెద్ద నగరాల్లో ఉండే నక్షత్రశాలను పుట్టపర్తిలో ఏర్పాటు చేశారు. బుధవారం, శనివారం ఉచితంగా నక్షత్రశాల తిలకించడానికి ప్రవేశం ఉంటుంది. సత్యసాయి విద్యార్థులు వ్యాయామం చేసుకోవడానికి అనుకూలంగా హిల్ వ్యూ స్టేడియంతో పాటు ఇండోర్ స్టేడియంను నిర్మించారు. ఇక్కడ ప్రతి ఏటా జనవరి 11న సత్యసాయి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే సత్యసాయి జన్మదిన వేడుకలు నవంబర్ 23న వైభవంగా నిర్వహిస్తున్నారు.

నేడు బాబా జయంతి



శ్రీసత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు గత పది రోజుల నుంచి పుట్టపర్తిలో అంగరంగ వైభంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం నాడు బాబా పుట్టిన రోజును పురస్కరించుకుని శతజయంతి వేడుకలు ప్రశాంతి నిలయంలో వైభవంగా జరగనున్నాయి. వేడుకల నిర్వహణ ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. వేడుకల్లో పాల్గొనడానికి దేశ విదేశీ భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఇప్పటికే పుట్టపర్తికి చేరుకున్నారు. పుట్టపర్తి మొత్తం ప్రత్యేక అలంకరణతో ముస్తాబు అయ్యింది.

పుట్టపర్తి విశిష్టత

పుట్టపర్తి దేశానికే తలమానికం. ఒకప్పుడు చిన్న గ్రామంగా ఉన్న పుట్టపర్తి ఆధ్యాత్మిక గురువు సత్యసాయి బాబా ప్రభావంతో ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందిన సంగతి తెలిసిందే. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిలో 1950లో ప్రశాంతి నిలయం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పుట్టపర్తిలో సందర్శకుల తాకిడి పెరిగింది.

ప్రశాంతి నిలయంలో సత్యసాయి ప్రవచనాలు వినేందుకు దేశ విదేశాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చేవారు. దీంతో ప్రపంచస్థాయిలోనూ పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు లభించింది. పుట్టపర్తి కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా విద్య, ఆరోగ్య కేంద్రంగానూ భాసిల్లుతోంది. సత్యసాయి బాబా తాత కొండమ రాజు నిర్మించిన మసీదు, హనుమాన్ ఆలయం, సత్యభామ ఆలయాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

చిత్రావతి నది ఒడ్డున ఉన్న వక్షం, విశ్వవిద్యాలయం వైపు ఉన్న కొండ మీద ఉన్న ధ్యానం చెట్టును భక్తులు సందర్శిస్తుంటారు. సముద్ర మట్టానికి 475 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పట్టణాన్ని ఒకప్పుడు గొల్లపల్లి అని పిలిచేవారు. నవంబర్ 23, 1926వ సంవత్సరంలో పెద్ద వెంకప్ప, ఈశ్వరమ్మ దంపతులకు జన్మించిన సత్యనారాయణ రాజు (సత్యసాయి)ని అక్కడి ప్రజలు షిర్డీ సాయి అవతారంగా భావించేవారు. అలా ఆయన పుట్టపర్తి సత్యసాయి బాబాగా ప్రపంచ స్థాయిలో ఖ్యాతిగాంచారు. పుట్టపర్తిలో నిర్మించిన ప్రశాంతి నిలయానికి సత్యసాయి బాబే ఆర్కిటెక్ట్, ఇంజినీరుగా వ్యవహరించారని చెబుతారు.

పుట్టపర్తిలో చూడదగిన మరికొన్ని ప్రాంతాలు

పుట్టపర్తిని సందర్శించేవారు సత్యసాయి ఆశ్రమం, చైతన్య జ్యోతి మ్యూజియం, కోరికలు తీర్చే చింత చెట్టు (కల్ప వక్షం), శ్రీసత్యసాయి స్పేస్ థియేటర్, ఆశ్రమంలోని ధాన్య వృక్షం, ఆంజనేయస్వామి ఆలయం, గోకులం, గణేష్ గేట్ (గోపురం), సత్యసాయి హిల్ వ్యూ స్టేడియం, సంతాన సంస్కృతి తదితర ప్రాంతాలను చూడవచ్చు.

లోక్ అదాలత్‌పై చర్చిస్తున్న జడ్జీలు జయలక్ష్మి, లోకనాథం

13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని కోర్టు ఆవరణలో డిసెంబర్ 13వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తులు జయలక్ష్మి, లోకనాథం తెలిపారు. స్థానిక కోర్టు హాలులో శనివారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లోని కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు కేసుల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాది నరసింహులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

స్థానిక కెజిబివిని శనివారం ఎజిసిడిఒ అనిత సందర్శించారు. ఆమె విద్యార్థినులకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే తరగతి గదులు, పాఠశాల పరిసరా లను పరిశీలించారు. విద్యార్థినులకు కార్పొరేట్‌కు దీటుగా విద్యనందించాలని ఎస్ఒ రెహానా, ఉపాధ్యాయ బృందాన్ని ఆదేశించారు. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించా లని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఫలితాల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ఆమె వెంట ఎస్ఒ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

24 నుంచి 'రైతన్నా మీకోసం'

రొద్దం : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 24 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకూ 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహిస్తామని ఏవో రాజేష్ తెలిపారు. ప్రతి ఆర్ఎస్‌కె సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటి సర్వే చేపడతారన్నారు. అందులో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్టీసీ బస్సు, బొలెరో ఢీ

ప్రజాశక్తి-తాడిమర్రి

ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొనడంతో పలువురు గాయపడిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. అనంతపురం నుంచి పులివెందుల వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు, పార్నపల్లి నుంచి బెంగళూరు వైపు అరటి పండ్ల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం మండలంలోని చిలకొండయ్యపల్లి గ్రామ సమీపంలో ఉన్న మలుపులో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు కాగా బొలెరో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో బస్సులో సుమారు 55 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక మసీదు బజార్‌లో నివాసం ఉండే వైసిపి కార్యకర్త సిమెంట్ వలి తల్లి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే వైసిపి మండల కన్వీనర్ డికె.బాబు వారి ఇంటికి వెళ్లి వలి తల్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు అందజేశారు. ఆయన వెంట మౌలా, హుస్సేన్‌మియా, రహిమాన్, గంగాధర, శ్రీనాథ్, రఫీ ఉన్నారు.

వలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న డికె.బాబు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పట్టుచీర అందిస్తున్న మంత్రి సవిత

రాష్ట్రపతికి పట్టుచీర బహూకరణ

ప్రజాశక్తి-పెనుకొండ

శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌లకు శనివారం పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి సవిత సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో కలిసి స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో ప్రత్యేకంగా నేయించిన ధర్మవరం పట్టుచీరను మంత్రి సవిత రాష్ట్రపతికి అందజేశారు.